క్లుప్తంగా

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



మాట్లాడుతున్న రాంగోపాల్‌రెడ్డి

సైదాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాంగోపాల్‌రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు దంచనాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలనకు కై వసం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రవీందర్‌రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సంతోష్, రాష్ట్ర నాయకుడు మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు విజయమొండయ్య, మల్లేశం, అశోక్‌రెడ్డి, ప్రవీణ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, వడ్లకొండ రవికుమార్‌రెడ్డి, వీరారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, హరిప్రసాద్, తిరుపతి, ధర్మారెడ్డి, భైరి శ్రీనివాస్, కిరణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

రామడుగు: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరవేయడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మండల ఎన్నికల ప్రభారి జూడి బాల్‌రెడ్డి కోరారు. మండలంలోని రుద్రారం, రంగసాయిపల్లి గ్రామాల ఎంపీటీసీ, దత్తోజీపల్లి, లక్ష్మీపూర్, కిష్టంపల్లి, వెంకట్రావుపల్లి ఎంపీటీసీ పరిధిలో శక్తి కేంద్రాల బూత్ సభ్యుల సమావేశం శుక్రవారం రుద్రారంలో నిర్వహించారు. సమావేశంలో నాయకులు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, ఉప్పు శ్రీనివాస్‌పటేల్, బండ తిరుపతిరెడ్డి, కట్ట రవీందర్, లక్ష్మారెడ్డి, రాజ్‌కుమార్, ప్రశాంత్, మహేష్, బాపురెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

హుజూరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థాయి మరిచి విమర్శలు చేయడం సరికాదని, మరోసారి విమర్శలు చేస్తే ఊరుకోబోమన్నారు.

ఎమ్మెల్యేపై ఫిర్యాదు

వీణవంక: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత, నిరాధార ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కర్ర భగవాన్‌రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, ఎండీ సాహెబ్‌హుస్సేన్, తిరుపతి, హరీశ్ ఉన్నారు.

ఫోన్ అప్పగింత



ఫోన్ అందజేస్తున్న ఎస్సై నరేందర్‌రెడ్డి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామ పంచాయతీ కారోబార్ సందవేని ప్రశాంత్ 24న ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే పోలీసులను ఆశ్రయించగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ప్రశాంత్‌కు ఎస్సై నరేందర్‌రెడ్డి ఫోన్ అప్పగించారు.

విద్యార్థులకు సన్మానం



మెమొంటో, డైరీలు బహూకరిస్తున్న ఎంఈవో

చిగురుమామిడి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. చిగురుమామిడి జెడ్పీపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు ప్రతిభా పురస్కారం కింద మెమొంటో, శంకర్ నారాయణ డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పావని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్, ప్రధానోపాధ్యాయురాలు రవియాబ్రి, శోభారాణి, ఉపాధ్యాయులు మల్లేశం, విష్ణుకుమార్, సమ్మయ్య పాల్గొన్నారు.

మత్తుపదార్థాలు అమ్మితే చర్యలు

వీణవంక: మత్తుపదార్థాలు అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని దుకాణాలను శుక్రవారం సాయంత్రం డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేశారు.

సాగు పనుల్లో రైతన్న బిజీ







వీణవంక: మేఘం వర్షించింది.. పుడమి తల్లి పులకరించింది. రైతన్నలు పొలాల బాట పట్టారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు సాగు పనుల్లో బిజీగా ఉన్నారు. వారం క్రితం వానలు లేకపోవడంతో ఏడారిగా మారిన పొలాలు ..ఇప్పుడు వర్షం నీటితో కళకళలాడుతున్నాయి. వర్షాన్ని లెక్కచేయకుండా నాటు వేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 86 వేల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అధికారుల అంచనా, ఇప్పటివరకు 35 వేల ఎకరాల్లో నాటు వేయగా వారం లోపు పూర్తి స్థాయిలో నాట్లు పూర్తి చేయనున్నారు. వర్షాలతో వీణవంకలోని ఐదు చెక్‌డ్యామ్‌ల్లోకి వరద నీరు చేరింది. ఈ వానాకాలం సాగుకు ఢోకా లేదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సేంద్రియ ఎరువులపై దృష్టి పెట్టాలి



పారువెల్లలో మాట్లాడుతున్న అధికారులు

గన్నేరువరం: రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి పెట్టాలని వ్యవసాయశాఖ అధికారి కిరణ్మయి అన్నారు. మండలంలోని పారువెల్ల గ్రామంలో మొక్కజొన్న, పత్తి, వరి, పప్పుదినుసులు, కూరగాయలు, ఇతర పంటలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించి పంటల సాగుకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, అధిక వ్యయం అవుతుందని తగిన మోతాదులో వాడితే భూమి సారవంతంగా ఉంటుందన్నారు. వర్షాల నేపథ్యంలో చేలల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో అనూష, ఇతర అధికారులు వెంకట్‌రెడ్డి, అన్నపూగౌడ్, బసవన్న, రైతులు బుచ్చిరెడ్డి, తిరుపతి, పాల్గొన్నారు.

పోషకాహారం, సీజనల్ వ్యాధులపై అవగాహన



రామడుగు: మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేశ్వరి

రామడుగు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. మండలంలోని రాంచంద్రాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పలు సేవల గూర్చి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్ల రాజమణి, స్వప్న వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని గద్దపాక, ఏరడపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోషకాహారం, సీజనల్ వ్యాధులపై వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దుస్తులు అందజేత



దుస్తులు అందజేస్తున్న శ్రీనివాస్, సభ్యులు

గన్నేరువరం: లయన్స్ క్లబ్ మాజీ జోన్ పర్సన్ బూర శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా శుక్రవారం లయన్స్ క్లబ్ గన్నేరువరం ఆధ్వర్యంలో ఆశవర్కర్లకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మాజీ చైర్మన్ బొద్దు సునీల్, కార్యదర్శి జీల ఎల్లయ్య, కోశాధికారి తెల్ల భాస్కర్, బూర రాజమణి పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

హుజూరాబాద్: పట్టణంలోని వీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో 27న కవి, రచయిత, జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య రాసిన 'జ్ఞాపకాల ఊరేగింపు' పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నామని న్యాయవాది, కవి ముక్కెర రాజు తెలిపారు. కార్యక్రమానికి ప్రముఖ రచయిత, వీక్షణం పత్రిక సంపాదకుడు ఎన్. వేణుగోపాల్, సాహితీవేత్తలు డాక్టర్ ఎస్. తిరుపతయ్య, పుప్పాల శ్రీరాం, డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, హుస్సేన్, కందుకూరి అంజయ్య హాజరవుతారని, పుస్తకావిష్కరణ సభకు సాహిత్యకారులు, కళాకారులు, సాహిత్యాభిమానులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజాసంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు

గురుకులాల్లో సౌకర్యాలు కల్పించాలి

హుజూరాబాద్: నియోజకవర్గంలోని గురుకులాల్లో సరైన వసతులు లేవని ప్రభుత్వం వెంటనే పక్కా భవనాలు నిర్మించి సకల సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ కోరారు. శుక్రవారం హుజూరాబాద్‌లోని పలు గురుకులాలను సందర్శించారు. మహాత్మాజ్యోతిరావు పూలే గురుకుల సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. గురుకులాలు సమస్యలకు నిలయంగా మారాయని, తరచూ ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, ఎలుకలు విద్యార్థులను కరుస్తున్నాయని, సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్, నాయకులు గణేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరవుతా

కరీంనగర్‌టౌన్: ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఈనెల 28న హైదరాబాద్‌లో సిట్ అధికారులు నిర్వహించే విచారణకు హాజరవుతానని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు వెల్లడించారు. ఈమేరకు కరీంనగర్‌లో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సైతం అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు సిట్ విచారణకు హాజరు అవుతారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యర్థి పార్టీలకు చెందిన వేలాది మంది నాయకుల ఫోన్లను ట్యాప్ చేయించిందన్నారు. భార్యాభర్తలు పడక గదిలో మాట్లాడుకునే సంభాషణలను సైతం రికార్డు చేసిన నీచమైన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. చివరకు జడ్జీల ఫోన్లను సైతం వదల్లేదని తెలిపారు. ఇంతటి తీవ్రమైన అంశాన్ని విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి సాగదీస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కై డీల్ కుదిరినందునే ఫోన్ ట్యాపింగ్‌పై తూతూ మంత్రంగా విచారణ చేస్తున్నారని దుయ్యబట్టారు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్‌తో ఆరు గొర్రెలు మృత్యువాత పడినట్లు గ్రామస్తులు తెలిపారు. బాకారపు మొండయ్య గ్రామంలోని ఓ ఇంటి ఆవరణలో గొర్రెలు మేపుతుండగా, విద్యుత్‌వైర్లు కోతుల మూలంగా తెగిపోయాయి. గొర్రెల కాపరి గమనించకపోవడంతో గొర్రెలు మేత మేస్తూ తెగిపడిన విద్యుత్ వైర్లకు తగిలాయి. రూ.75 వేల నష్టం వాటిల్లిందని గొర్రెల కాపరి ఆవేదన వ్యక్తం చేశాడు.

యువకుడికి దేహశుద్ధి

గన్నేరువరం: యువకుడికి దేహశుద్ధి చేసిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఓ మహిళతో బూతులు మాట్లాడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడని స్థానికులు పాత గ్రామ పంచాయతీ వద్ద దేహశుద్ధిన చేసిన అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు యువకుడిని స్టేషన్‌కు తరలించారు.

27న వైద్య శిబిరం

హుజూరాబాద్: పట్టణంలోని మన సురక్ష ఆసుపత్రిలో ఈనెల 27న ఏవీస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తొగరు విద్యాసాగర్ తెలిపారు. ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తారని, కోతలు, కుట్లు లేకుండా చికిత్స నిర్వహిస్తారని, వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థికసాయం

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి నరేంద్ర విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయులు చందాలు వేసుకొని అనాథ పిల్లలకు ఆర్థిక సాయం అందించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన బాలల సంరక్షణ సమితి ప్రతినిధులు పాఠశాలను సంప్రదించారు. విద్యార్థులు తల్లిదండ్రుల సహకారంతో సుమారు రూ.పదివేలు సేకరించి శుక్రవారం సంస్థ ప్రతినిధులకు అందజేశారు. విరాళాలు అందించిన విద్యార్థులను ప్రశంసించడంతో పాటు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా బంద్



వీణవంక: మండలంలోని కోర్కల్, చల్లూరు, ఎల్బాక, పోతిరెడ్డిపల్లి, బేతిగల్ గ్రామాల్లోని 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ రాజేందర్ ప్రకటనలో తెలిపారు. కాచాపూర్‌లోని 132/33కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మరమ్మతుల నేపథ్యంలో దీని పరిధిలోని 33/11కేవీ సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్పాట్ అడ్మిషన్లు



రామడుగు: మండలంలోని వెదిర కేజీబీవీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీలో 20, ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని 27, 28వ తేదీల్లో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తామని కళాశాల ప్రత్యేకాధికారి కవిత తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


నూతన కమిటీ



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట పట్టణశాఖ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం గేరా రాజకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక అడ్డా కేటాయించాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లు వెంటనే చెల్లించాలన్నారు. పనిచేసే ప్రతీ ఒక్కరికి లేబర్ కార్డు ఇవ్వాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అనంతరం జమ్మికుంట టౌన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారెపల్లి చందర్, కార్యదర్శిగా పులికోటి సదానందం, ఉపాధ్యక్షుడిగా కనకం భాగ్య, పూదరి స్వామి, సహాయ కార్యదర్శిగా మంచాల స్టీఫెన్‌రాజ్, కోశాధికారులుగా లక్ష్మణ్, కుమ్మరి లక్ష్మి, ప్రచార కార్యదర్శులుగా రాజయ్య, లక్ష్మి, కమిటీ సభ్యులుగా మల్లేశ్వరి, లక్ష్మి, నరేష్, రాధా, రాజయ్య ఎన్నికయ్యారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు, బుజునూర్, మల్యాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి నాయకులతో కలిసి శుక్రవారం సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుత్తికొండ రాంబాబు, ఆరెల్లి శ్రీనివాస్, అబ్బిడి తిరుపతిరెడ్డి, ఎండీ.ఫిరాజ్‌అహ్మద్‌ఖాన్, గురుకుంట్ల సాంబయ్య, నల్ల లింగారెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, గోపాల్, మట్ట పవన్‌రెడ్డి, కందాల రాజేందర్, శంకర్, పాపిరెడ్డి, కుమార్, సంజీవ్, రమేష్ ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండి గ్రామస్తుల గిరి ప్రదక్షిణ



రామడుగు: మండలంలోని గుండి గ్రామానికి చెందిన ఒగ్గు పూజారులు మేకల మల్లేశం, కొంరయ్య, రాజు, పెద్దకోటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులు, భక్తులు సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి ఆలయంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పట్నాలు వేసి బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఏటా శ్రావణమాసంలో గిరిప్రదక్షిణ చేస్తామని పూజారి కొంరయ్య తెలిపారు.



శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన ఓ రైతు పొలం దున్నేందుకు కేజీవీల్స్‌తో సీసీ రోడ్డుపై నుంచి వెళ్లాడు. కేజీవీల్స్‌తో రోడ్లు ధ్వంసమవుతున్నాయని గ్రామస్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ప్రజాధనంతో నిర్మించిన రోడ్లు ధ్వంసంకాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మల్లేశం, పంచాయతీరాజ్ ఏఈ, సెల్ నం.83097 44022

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హైకోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల నిర్వహణకు ముందుకు రాలేదని ఎద్దేవా చేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ మళ్లీ గులాబీ జెండా ఎగరవేయాలన్నారు. అనంతరం జాతీయ స్థాయిలో ఉత్తమ సొసైటీ అవార్డు అందుకున్న సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డిని సన్మానించారు. ఏనుగు రవీందర్‌రెడ్డి, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, చిలుక రవీందర్, తదితరులు పాల్గొన్నారు.





బురదమయంగా చెర్లపల్లి రోడ్డు

బురద రోడ్లపై అవస్థలు



కేశవపట్నం ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రోడ్డు

శంకరపట్నం: వర్షాలతో చెర్లపల్లి రోడ్డు బురదమయంగా మారింది. గుంతల్లో వర్షం నీరు నిలవడంతో రైతులు, గ్రామస్తులు ఇబ్బందులుపడుతున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల మేర బురద రోడ్డుతో అవస్థలుపడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశవపట్నం ప్రాథమిక పాఠశాల దారిపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండటంతో విద్యార్థులు బురదనీటిలోనే నడుచుకుంటూ వెళ్తున్నారు. నేతలు, అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షాలకు తెగిన కల్వర్టు



మామిడాలపల్లి కొంకర కుంట వద్ద తెగిన కల్వర్టు

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామ శివారు గొల్లపల్లి ప్రధాన రోడ్డు కొంకర కుంట వద్ద కల్వర్టు వర్షాలకు తెగిపోయింది. జమ్మికుంట నుంచి వీణవంక మీదుగా కరీంనగర్‌కు వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు. కొందరు మానకొండూరు మండలం ఊటూరు మీదుగా వెళ్లాల్సి వచ్చింది. కల్వర్టు పూర్తి స్థాయిలో నిర్మంచకపోవడంతో ఎగువ నుంచి వచ్చిన వరదకు గండిపడింది. గత ఏడాది వర్షాలకు తెగిపోవడంతో వాహనదారులు అవస్థలుపడ్డారు. తాత్కాలిక మరమ్మతు చేసి కాంట్రాక్టర్ వదిలేస్తుండటంతో వర్షాలు పడిన ప్రతిసారి ఇదే దుస్థితి నెలకొంటుందని గ్రామస్తులు వాపోతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మామిడాపల్లి గ్రామానికి చెందిన గుండేటి మహేశ్, తాళ్లపల్లి తిరుమలేశ్ మరికొంత మంది ఇటీవల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. కొంకర కుంట వద్ద కల్వర్టు నిర్మించడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాలకు గండి పడటంతో వాహనదారులు ఊటూరు మీదుగా వెళ్లాల్సి వస్తుందని, దూరభారంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్వర్ణామృత ప్రాసన పంపిణీ



స్వర్ణామృత ప్రాసన పంపిణీలో సభ్యులు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వికాస తరంగిణి జమ్మికుంటశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్ణామృత ప్రాసన (గుళికల)పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని 175 మంది పిల్లలకు గుళికలు వేశారు. పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంచి, ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. ప్రతీనెల పుష్యమి నక్షత్రం రోజున ఆరునెలల పిల్లల నుంచి 16 సంవత్సరాల లోపు పిల్లలకు అందజేస్తున్నామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికాస తరంగిణి నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేందర్‌గుప్తా, గుడిపాటి వీరారెడ్డి, శంకర్‌రెడ్డి, అంతం రాజిరెడ్డి, శీలం శ్రీనివాస్, పోల్సాని సంపత్‌రావు, ఎదులాపుర వెంకటేశ్, ఎలవేని సమ్మయ్య, పుల్లూరి శ్రీనివాస్, మల్లేష్, సంతోష్, మహేందర్ వికాస తరంగిణిశాఖ సభ్యులు పాల్గొన్నారు.